APTEL RNI NO : 11566/2003

వార్తావళి

తెలుగు దినపత్రిక

# విమానంలో గాలి ఆడట్లేదని.. డోర్ ఓపెన్ చేసి రెక్కపై నిల్చిన మహిళ?



గాలి లేకుంటే.. ఏ మనిషి ఎక్కువ సమయం జీవించలేడు. ఇంట్లో గాలి ఆడట్లేదంటే.. డోర్ ఓపెన్ చేస్తారు. బస్సు, ట్రైన్‌లో ఐతే విండో అద్దం తెరుస్తారు. కానీ విమానంలో అయితే పరిస్థితి ఎలా..? అందుకే విమానంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తారు. ఒకవేళ అక్కడ కూడా గాలి ఆడకపోతే పరిస్థితి ఏంటి? ఇలాంటి పరిస్థితే ఓ మహిళకు ఎదురైంది. గాలి ఆడట్లేదని.. ఓ వ్యక్తి ఎమెర్జెన్సీ డోర్ ఓపెన్ చేసింది. ఎమర్జెన్సీ డోర్ ఓపెన్ చేసి బయటకు వచ్చేసింది. అదృష్టం ఏమిటంటే, అప్పటికే విమానం రన్ వే పై ఆగిపోయింది. డోర్ ఓపెన్ చేసుకొని రెక్కపై నిలబడింది. అలర్టైన సిబ్బంది ఆమెను తిరిగి లోపలికి పిలిచారు. ఎందుకు డోర్ ఓపెన్ చేశావని అడిగితే... గాలి ఆడటం లేదని అందుకే డోర్ ఓపెన్ చేసి దిగినట్టు తెలిపింది. ఎయిర్ పోర్ట్ అధికారులు ప్రస్తుతం ఆమెను ప్రశ్నిస్తున్నారు. కావాలనే ఆమె డోర్ ఓపెన్ చేసి దిగితే, ఎయిర్ పోర్ట్ రూల్స్ ప్రకారం ఆమెకు శిక్ష విధించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ ఘటన ఉక్రేయిన్‌లోని కైవ్‌లో జరిగింది. కాకపోతే అప్పటికే విమానం ల్యాండ్ అయి ఉంది కాబట్టి ఎటువంటి ప్రమాదమూ జరగలేదు.